वेब/Website: www.jnvkurnool.gov.in CBSE Affiliation No. 140003
Telefax: 08512-246544 E-mail: jnvkurnool@gmail.com
జవహర్ నవోదయ విద్యాలయ, బనవాసి, కర్నూలు జిల్లా(ఆం.ప్ర)– **518360**

**जवाहर नवोदय विद्यालय**
**बनावासि, कर्नूल जिल्ला**
(आं.प्र. )– ५१८३६०
मानव संसाधन विकास मंत्रालय का
एक स्वायत्त संस्थान (स्कूल शिक्षा और
साक्षरता विभाग ,भारत सरकार)

**JAWAHAR NAVODAYA VIDYALAYA**
BANAVASI,(P),YEMMIGANUR
KURNOOL DIST. (A.P) - 518360
(An Autonomous Organization under
Ministry of Human Resource Dev.)
(Dept. of School Education & Literacy)
Govt. of India)

F.No. 1-18/JNVK/2018-19 Dt. 10.04.2018

<u>ప్రకటన</u>

<u>జవహర్ నవోదయ ప్రవేశపరీక్ష హాల్ టికెట్ ల జారీ ప్రారంభం</u>

జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో 6వతరగతి ప్రవేశానికి ఏప్రిల్ 21న నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి హాల్ టికెట్ ల జారీ ప్రక్రియను ప్రారంభించినట్లు కర్నూలు జిల్లా బనవాసి నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ.కె.చంద్రశేఖరన్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాకు సంబంధించి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ సమీపంలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ కు వెళ్ళి వారి రిజిస్ట్రేషన్ నెంబర్ తెలిపి హాల్ టికెట్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చున్నారు. ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత మండల విధ్యాశాఖాధికారిని (M.E.O గారిని ) సంప్రందించి తమ హాల్ టికెట్ లను పొందవచ్చని నవోదయ విద్యాలయ ,బనవాసి, ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సంబంధిత మండల విద్యాశాఖాధికారిని సంప్రందించి హాల్ టికెట్ లను పొందాలని ఆయన కోరారు. మండల విద్యాశాఖాధికారి దగ్గర లభించకపోతే, జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలలోపు కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్ పొందడంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని నవోదయ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సంప్రదించవలసిన కామన్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్,కర్నూలు జిల్లా శ్రీ.మురళీ కృష్ణ గారు,ఫోన్ నెంబర్: 8886455522.

**(కె.చంద్రశేఖరన్)**
**ప్రాచార్యులు**
**జవహర్ నవోదయ విద్యాలయ**
**బనవాసి,కర్నూలు జిల్లా.**

ఈ ప్రకటనను జిల్లా వ్యాప్తంగా ప్రచురించగలరు.